సామాన్యుడి ఆయుధం

T/AP/2024/0304/1072/41

# ప్రజల అస్త్రం

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 310 పేజీలు: 6 శుక్రవారం 28-3-2025 వెల: 5/రూ -

## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

## పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదిలేలోపే పునరావాసం పూర్తి




- 2027 నవంబర్ నాటికి పునరావాసం... డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- రూ. 829 కోట్లు నేరుగా నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది
- మాది మాయ మాటలు చెప్పే ప్రభుత్వం కాదు.. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వం
- గత ప్రభుత్వంలో మిమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు
- అర్హులైన ప్రతిఒక్కరికీ పరిహారం అందిస్తాం... ఆదాయం, జీవనప్రమాణాలు పెంచేందుకు చర్యలులి
- పోలవరం నిర్వాసితులతో
- ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్న నిర్వాసితులు

పోలవరం, ఏలూరు జిల్లా : పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం. ఆ తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం నిర్వాసితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఖర్చుచేసే ప్రతిపైసా నిర్వాసితులకే చెందాలి2014లో మేము అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారు.

- మిగతా 2వ పేజీలో



## పారిశ్రామిక ప్రాంతంగా కనిగిరి

- 139 కోట్ల పెట్టుబడితో రిలయన్స్ సి బి జి ప్లాంట్
- కరువు ప్రాంతానికి కొత్త ఊపిరి!
- నారా లోకేష్, అంబానీతో ఏప్రిల్ 2న శంఖుస్థాప
- కరువు కాటకాలకు మంగళం
- మారనున్న కనిగిరి భవితవ్యం
- ఎమ్మెల్యే ముక్కు పర్యవేక్షణలో శంఖుస్థాపనకు రంగం సిద్ధం

కనిగిరి: అస్త్రం ప్రతినిధి

నిన్న మొన్నటి వరకు కరువు ప్రాంతంగా విరాజిల్లుతున్న కనిగిరిని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ముక్కు ఉగ్రం నరసింహారెడ్డి కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగా 139 కోట్లతో ఫ్యాక్టరీ పెట్టేందుకు రంగం సిద్ధం అయింది.కనిగిరి లాంటి కరువు ప్రాంతంలో ఈ సి బి జి ప్లాంట్ పెట్టడం ద్వారా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు బహుళ ప్రయోజనాలు కలుగుతున్నాయి.

ఇన్నాళ్లు కరువు కాటకాలతో వర్షాధారమే దిక్కుగా వున్న ఈ ప్రాంత ప్రజలకు ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా అనేక ప్రయోజనాలు కలిగే అవకాశం ఏర్పడింది. రిలయన్స్ సంస్థ వారు ప్లాంట్ ఇక్కడ ఏర్పాటు లో భాగంగా అందుకు అవసరమైన ముడి సరుకు స్థానిక భూముల నుంచే సేకరించే అవకాశం ఉంది. ఇక్కడ విరివిగా విశాలంగా సాగుకు అనుకూలం లేని భూములు అధిక సంఖ్యలో వున్నాయి.

- మిగతా 2వ పేజీలో

## 'ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది'



- రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న చంద్రబాబు
- స్థానిక ఉప ఎన్నికల్లో 'కూటమి' దౌర్జన్యాలు
- బలం లేకపోయినా గెలవడానికి అడ్డదోవలు
- 51 చోట్ల జరిగిన ఉప ఎన్నికల్లో అధికార దుర్వినియోగంతో అరాచకాలు
- అన్ని ఒత్తిళ్లను అధిగమించి 30కి పైగా చోట్ల వైఎస్సార్‌సీపీ విజయం
- చంద్రబాబు దుర్మార్గాలకు ప్రజలే గుణపాఠం నేర్పుతారు
- ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఆగ్రహం

తాడేపల్లి : కూటమి నేతల అరాచకాలతో ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు వైఎస్సార్‌సీపీ సెంట్రల్ ఆఫీస్ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తాజా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో అడ్డదోవలో పదవులను దక్కించుకునేందుకు కూటమి పార్టీలు అత్యంత నీచమైన దిగజారుడు రాజకీయానికి పాల్పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు బలం లేకపోయినా బెదిరింపులు, కేసులతో, వేధింపులతో ఏదో ఒక విధంగా పదవులను చేజిక్కించుకునేందుకు కుటిల రాజకీయంతో బరితెగించారని ధ్వజమెత్తారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

- మిగతా 2వ పేజీలో



## భారతదేశం ధర్మశాల కాదు

- విధ్వంసం సృష్టించడానికి వస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ
- ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025కి ఆమోదం

న్యూఢిల్లీ: భారతదేశం ధర్మశాల కాదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తేల్చిచెప్పారు. దేశానికి ముప్పు కలిగించేవారు ఇక్కడికి వచ్చి తిష్ట వేస్తామంటే సహించబోమని హెచ్చరించారు. విదేశాల నుంచి పర్యాటకులుగా లేదా విద్య, వైద్యం, వ్యాపారం, పరిశోధనల కోసం ఎవరైనా వస్తామంటే సాదరంగా ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కానీ, దేశంలో విధ్వంసం సృష్టించడానికి వచ్చేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. దేశంలోకి అక్రమంగా చొరబడేవారిపై కన్నేసి ఉంచుతామన్నారు. కీలకమైన ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025 గురువారం లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. ఈ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. ప్రమాదకరమైన ఉద్దేశాలతో దేశానికి వచ్చేవారిని కచ్చితంగా అడ్డుకుంటామని తెలిపారు. అందరికీ ఆశ్రయం ఇవ్వడానికి ఇది ధర్మశాల కాదన్నారు. జాతీయ భద్రతకు ముప్పుగా మారిన వారిని అనుమతించబోమన్నారు. దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా మారడానికి వచ్చేవారిని స్వాగతిస్తామన్నారు. ప్రతిపాదిత ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ చట్టంతో దేశ భద్రత మరింత పటిష్టంగా మారుతుందని అమిత్ షా వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థకు, వ్యాపార

## డీసీసీలే పార్టీకి ఫ్రంట్ వారియర్స్

- మీరు దూతలు కాదు.. పార్టీకి రక్షణ రేఖలు
- బలహీన వర్గాలపై దాడుల నిర్మూలనకే కుల గణన.. డీసీసీ అధ్యక్షుల భేటీలో ఖర్గే
- కాంగ్రెస్‌కు జిల్లా అధ్యక్షులే పునాది: రాహుల్
- తెలంగాణ, ఏపీ సహా 13 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల డీసీసీల సమావేశం



న్యూఢిల్లీ, కాంగ్రెస్ పార్టీకి జిల్లా అధ్యక్షులే ఫ్రంట్ వారియర్స్ అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. డీసీసీ అధ్యక్షులు అంటే పార్టీకి దూతలు కాదని, రక్షణ రేఖలని చెప్పారు. గురువారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 13 రాష్ట్రాలు, మూడు

## భూముల అమ్మకాలను ఆపండి

- కంచ గచ్చిబౌలి.. హైదరాబాద్‌కు ఆక్సిజన్ వనరు
- పచ్చని చెట్లు, వైవిధ్య జీవ జాతుల నిలయం
- అక్కడ కాంక్రీట్ జంగిల్ వస్తే నగరానికి ముప్పు
- ఆ స్థలం వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి
- సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ



న్యూఢిల్లీ: ఆర్థిక వనరుల సమీకరణ పేరిట తెలంగాణ పారిశ్రామిక, మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ) ద్వారా ప్రభుత్వ భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలి

# పారిశ్రామిక ప్రాంతంగా కనిగిరి

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడ భూముల్లో వీరు అవసరమైన ముడి సరుకు (గడ్డి - బయో గ్యాస్ ప్లాంట్ లో) పెంచుతారు. ఇందుకు కోసం ప్రభుత్వ ప్రైవేట్ భూమిని వినియోగిస్తారు. ఇందుకోసం రైతులకు కౌలు చెల్లించేలా ప్రభుత్వం వీరితో ఒప్పందం కుదుర్చుకుంది. వ్యర్థాలను మళ్లి అదే భూమిలో ఉంచడం ద్వారా భూములను సారవంతంగా ఉండేలా చూస్తారు. ఇక్కడ వున్న భూమి లభ్యత ప్లాంట్ పూర్తి స్థాయిలో నడిచేందుకు దోహదం చేస్తాయి.రిలయన్స్ లాంటి పెద్ద సంస్థ ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు చెయ్యడం, అందులో అంబానీ కుమారుడు అనంత్ అంబానీ ప్లాంట్ శంఖుస్థాపన కోసం తరలి రావడం అన్నది ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ నేపథ్యంలో ఇక్కడ నిమ్జ్ లో పరిశ్రమ ఏర్పాటు, ఇతర సోలార్ , ఎనర్జీ రిలేటెడ్ ప్లాంట్స్ ఏర్పాటుకు మార్గం సుమగం అవుతుంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్లాంట్ ఏర్పాటు కోసం 475 ఎకరాలు కేటాయించింది. ఇందులో ప్లాంట్ 139 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నారు. తరువాత మరింత విస్తరణ జరిగే అవకాశాలు వున్నాయి. అంతే కాకుండా రిలయన్స్ తన ఇతర పారిశ్రామిక అవసరాలు కనిగిరి ప్రాంతాన్ని కూడా ఒక వ్యూహాత్మక ప్రాంతంగా ఎంచుకునే అవకాశాలు లేకపోలేదు.






**ప్రయోజనాలుజి**

**పర్యావరణ పరిరక్షణ:** సీబీజీ ఉత్పత్తి వల్ల కర్బన ఉద్గారాలు తగ్గుతాయి. వ్యర్థాలు బహిరంగంగా కాల్చడం తగ్గుతుంది.పునరుత్పాదక శక్తి: ఇది శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది, శక్తి భద్రతను పెంచుతుంది.

**ఆర్థిక ప్రయోజనం:** సీబీజీ వాహన ఇంధనంగా ఉపయోగించడం వల్ల డీజిల్, పెట్రోల్ ఖర్చులు తగ్గుతాయి.సేంద్రియ ఎరువు ఉత్పత్తి: జీర్ణక్రియ ప్రక్రియ తర్వాత మిగిలిన వ్యర్థాలు ఉన్నతమైన సేంద్రియ ఎరువుగా మారతాయి, ఇది వ్యవసాయానికి ఉపయోగపడుతుంది.

**ఉపాధి అవకాశాలు:** సీబీజీ ప్లాంట్‌ల స్థాపన నిర్వహణ వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

**పోడి భూముల వినియోగం**

పోడి భూములు సాధారణంగా వ్యవసాయానికి అనుకూలంగా ఉండవు, కానీ సీబీజీ ప్లాంట్‌ల స్థాపనకు ఇవి అత్యంత ఉపయోగకరంగా ఉంటాయి. ప్లాంట్ స్థాపన పోడి భూములపై సీబీజీ యూనిట్లను స్థాపించడం వల్ల భూమి విలువ పెరుగుతుంది.వ్యర్థ సేకరణకు సమీపత: గ్రామీణ ప్రాంతాల్లోని పోడి భూములు వ్యవసాయ వ్యర్థాల సేకరణకు సమీపంగా ఉంటాయి, రవాణా ఖర్చులు తగ్గుతాయి.సౌర శక్తి సహకారం: పోడి భూములపై సౌర ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసి, సీబీజీ ప్లాంట్‌కు అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు.

**శరవేగంగా ఏర్పాట్లు**

ఇప్పటికే స్థలం చదును యుద్ధ ప్రాతిపదికన పూర్తయింది. వీఐపీ ల కోసం ప్రత్యేకంగా రోడ్ ప్రజలకు మరొక రోడ్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.

విద్యుత్ సౌకర్యం కూడా యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయబడింది. పబ్లిక్ మీటింగ్ కోసం విలాసవంతమైన జర్మన్ షెడ్ అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నారు.శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పర్యవేక్షిస్తున్నారు. రిలయన్స్ సంస్థ వారు కమ్యూనికేషన్ కోసం ప్రత్యేక హై ఫ్రీక్వెన్సీ టవర్స్ ఏర్పాటు చేస్తున్నారు.15 వేల మంది శంఖుస్థాపన కార్యక్రమానికి హాజరు అవుతారని అంచనా. మంత్రులు, రిలయన్స్ ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.ఈ ప్లాంట్ ఏర్పాటుతో కనిగిరి భవిష్యత్తులో వలసలు, కరువు కాటకాలు లేని అభివృద్ధి చెందే నియోజకవర్గంగా మారబోతోంది. కనిగిరిని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న కృషిని ఈ ప్రాంతీయులు అభినందిస్తున్నారు.

# పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదిలేలోపే పునరావాసం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించాం. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదు. కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఏపీలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోదీని ఒప్పించాం. వీలైనంత వరకు మీకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లాం. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లో రూ.829 కోట్లు జమ చేశాం. 2014-19 మధ్య మా ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని ప్రతిపక్షంలో ఉన్న జగన్ రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్నాడు... ఇచ్చాడా.? ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఒక్కపైసా బాధితులకు రూపాయి కూడా ఇచ్చింది లేదు. కనీసం వరదలు వచ్చినప్పుడు కూడా మిమ్మల్ని పట్టించుకోలేదు. మళ్లీ రానున్న రోజుల్లో మీ దగ్గరకు వచ్చి అది చేస్తాం... ఇది చేస్తాం అని చెప్పి మీ వద్దకు వస్తారు. గత పాలకులు పోలవరం ప్రాజెక్టుకు ఏ గతి పట్టించారో చూశాం. 2019లో మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేది. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాంది. రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయింది. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారు. ఖర్చు పెట్టే ప్రతిపైసా మీకే చెందాలి. ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదు.

గత పాలకులు పోలవరం నిధులు మళ్లించారు

నేను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశాను. 33 సార్లు ప్రాజెక్టును సందర్శించాను. 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తాం. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లిస్తాం%ొ%

ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వం. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే మీరు ఈ పాటికే స్థిరపడేవారు. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ.2,500 కోట్ల ఆదాయం వచ్చేది. దాన్ని కూడా ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు కూడా పెరిగింది. పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటాం మీరు బ్రహ్మాండంగా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించారు. మీరు ధైర్యంగా ఉండండి. ఇది మీ ప్రభుత్వం... మనందరి ప్రభుత్వం.



# దేవాదుల ప్రారంభం

వరంగల్:ఎట్టకేలకు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవన్నపేటలో దేవాదుల మూడోదశ పంప్‌హౌజ్ వద్ద ఒక మోటార్ రన్ ప్రారంభమైంది. గురువారం సాయంత్రం నాలుగు గంటలకు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిధులుగా మోటార్ స్విచ్చాన్ చేయడంతో ధర్మసాగర్ రిజర్వాయర్‌కు గోదావరి జలాలు పరుగులు తీశాయి. అక్కడనుంచి మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్దకు చేరుకుని గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఒక మోటార్ రన్ ప్రారంభించడంతో కరువుతో అల్లాడుతున్న జనగామ, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో సుమారు 65 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నది. వచ్చే ఏడాది డిసెంబర్‌కల్లా దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో పూర్తయ్యే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. మరో 15 రోజుల్లో దేవన్నపేట పంప్‌హౌజ్ వద్ద రెండో మోటార్ ప్రారంభించి 600 క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేస్తామన్నారు. మోటార్లు 15-20 రోజులు నడపాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం రైతులను విస్మరించి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే దేవాదుల పూర్తి కాలేదని ఆరోపించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్నారు. గత సర్కార్ కొత్త ప్రాజెక్టులకే భారీగా నిధులు ఖర్చు చేసిందని, కొద్దిపాటి నిధులతో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయొచ్చన్న ఆలోచనే చేయలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అందరి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. దేవాదుల దేవన్నపేట పంప్‌హౌజ్ మోటార్ ట్రయల్ రన్ కోసం మేఘా కంపెనీ ఇంజనీర్లు, రాష్ట్ర ప్రభుత్వ ఇంజనీర్లు పది రోజులు తీవ్రంగా శ్రమించారు.

# డీసీసీలే పార్టీకి ఫ్రంట్ వారియర్స్

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన డీసీసీ అధ్యక్షులతో ఖర్గే సమావేశం నిర్వహించారు. సమావేశానికి 338 జిల్లాలకు చెందిన అధ్యక్షులు హాజరయ్యారు. ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, ఏపీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాకూర్ తదితరులు దిశానిర్దేశం చేశారు. డీసీసీ అధ్యక్షులకు మరిన్ని అధికారాలను కట్టబెడతామని పార్టీ అగ్రనేతలు హామీ ఇచ్చారు. తొలుత ఖర్గే మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ చూస్తున్నాయని.. ఇందుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాటం కొనసాగుతోందని తెలిపారు. ఈ పోరాటాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులపై ఉందన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని 240 సీట్లకే పరిమితం చేయడంలో విజయం సాధించామన్నారు. మరింత కష్టపడి ఉంటే కాంగ్రెస్ మరో 20 నుంచి 30 స్థానాలు సులభంగా వచ్చేవని, అప్పుడు యూపీఏ ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉండేదన్నారు. దేశంలోని పేదలు, అణగారిన వర్గాలపై దాడులను నిర్మూలించేందుకు కుల గణన డిమాండ్ వచ్చిందన్నారు. రాష్ట్ర స్థాయి ఎన్నికల్లో విజయం కోసం దీర్ఘకాలిక వ్యూహంతో ఐక్యంగా ముందుకెళ్లాలని జిల్లా అధ్యక్షులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం.. తెలంగాణ, కర్ణాటకలో స్వతంత్రంగా.. తమిళనాడులో కూటమితో అధికారంలో ఉన్నామని తెలిపారు. వచ్చే ఏడాదిలో అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడులో ఎన్నికలు ఉన్నాయని, ఆయా జిల్లాలోని ప్రతి అభ్యర్థికి విజయం సాధించడం కోసం పార్టీ శ్రమిస్తుందని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీకి జిల్లా అధ్యక్షులే పునాది అని, వారు లేకుండా పార్టీ అభివృద్ధి సాధ్యంకాదని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. విజయ సాధనలో డీసీసీలదే కీలక పాత్ర అని చెప్పారు. తమ పోరాటం ఆర్ఎస్ఎస్, బీజేపీకి వ్యతిరేకంగా మాత్రమే కాదని... దేశంలోని ప్రతి పౌరుడు కలలు కనే సమాజాన్ని స్థాపించడం, హక్కులను సాధించడం కోసమని పేర్కొన్నారు. కాగా ఈ సమావేశంలో తెలంగాణ నుంచి జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు సురేఖకు మాట్లాడే అవకాశం కల్పించారు. భారత్ జోడో యాత్రతో దేశవ్యాప్తంగా పార్టీకి ఎంతో మైలేజ్ వచ్చిందని, తెలంగాణలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామ లక్ష్మణ్ పేర్కొన్నారు.

# భారతదేశం ధర్మశాల కాదు

(మొదటి పేజీ తరువాయి)

రంగానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. మన దేశాన్ని సందర్శించే ప్రతి ఒక్కరి సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ఈ చట్టం అవసరమని తెలియజేశారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అక్రమ చొరబాటుదార్లను ముద్దు చేస్తోందని అమిత్ షా ధ్వజమెత్తారు. చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించినవారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. బెంగాల్ ప్రభుత్వం భూమిని అప్పగించకపోవడం వల్ల భారత్%-%బంగ్లాదేశ్ సరిహద్దులో 450 కిలోమీటర్ల మేర కంచె నిర్మాణం నిలిచిపోయిందని చెప్పారు. అక్కడ కంచె నిర్మించడానికి ప్రయత్నాలు జరిగినప్పుడల్లా తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు అలజడి సృష్టిస్తున్నారని, మతపరమైన నినాదాలు చేస్తున్నారని విమర్శించారు. చొరబాటుదార్లపై తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రేమాభిమానాలు ప్రదర్శిస్తుండడం వల్లే కంచె నిర్మాణం పెండింగ్‌లో ఉండిపోయిందని అన్నారు.

# 'ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది'

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా దానిలో ఏదో ఒక విధంగా అడ్డదారిలో గెలవాలనే తలంపుతో రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదకాలు ఇస్తూ కూటమి పార్టీలు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయి. ఏపీలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను చూసి ప్రజాస్వామికవాదులు సిగ్గు పడుతున్నారు. ఏపీలో ప్రజాస్వామిక విలువలు ఉండవా అని ప్రశ్నిస్తున్నారు. స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోలేని దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది. అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని అధికార కూటమి పార్టీలు పదవులను దక్కరించుకునేందుకు అడ్డదోవలు తొక్కుతున్నాయి. పదవుల్లో పోటీకి సిద్దమైన వారిని భయపెట్టి, కేసులతో వేధింపులకు పాల్పడుతూ వారిని పోటీకి దూరంగా ఉంచుతున్నాయి.

# భూముల అమ్మకాలను ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలోని 400ఎకరాల ప్రభుత్వ భూమి వేలం ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి గురువారం లేఖ రాశారు. అదే విధంగా గురువారం ఢిల్లీలో కిషన్‌రెడ్డి ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు. ఆ భూమి అటవీ శాఖ పరిధిలోకి రానప్పటికీ.. పచ్చని చెట్లు, వైవిధ్యమైన జీవజాతులతో నగరానికి ఊపిరులూదే ఆక్సిజన్ వనరుగా ఉందని.. అలాంటి చోటును కాంక్రీట్ నిర్మాణాలతో నింపేస్తే పర్యావరణానికి, హైదరాబాద్‌కు భారీ ముప్పు చేకూరే అవకాశం ఉందన్నారు. "మనం బతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములను అమ్మొద్దు. అదే జరిగితే భవిష్యత్తులో ప్రజల అవసరం కోసం విద్యాలయాలు, ఆస్పత్రుల వంటివి నిర్మించాలంటే కష్టమవుతుంది. చివరకు శ్మశానాలకు కూడా భూమి లేని పరిస్థితి ఉంటుంది" అని రేవంత్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అన్న మాటలను కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. "కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వం వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న భూమికి ఆనుకుని ఉన్న ప్రాంతంలో 734 వృక్ష జాతులు, నెమళ్లు సహా 220 పక్షి జాతులు, వలస పక్షులు, మచ్చల జింకలు, కొమ్ముల జింకలు, అడవి పందులు, కొండచిలువలు, భారతీయ నక్షత్ర తాబేళ్లు వంటి వైవిధ్య జీవజాతులన్నాయి. సహజ సిద్ధంగా ఏర్పడి రాళ్ల అమరికలెన్నో ఉన్నాయని అనేక మంది ప్రముఖులు చెబుతున్నారు" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న భారతీయ నక్షత్ర తాబేళ్లకు, వాటి ఆవాసాలకు ముప్పు పొంచి ఉండటం ఆందోళనకరమని కిషన్‌రెడ్డి అన్నారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టం-1972 ప్రకారం భారతీయ నక్షత్ర తాబేళ్లు సంరక్షించవలసిన జీవజాతుల కిందకు వస్తాయని, ఈ చట్టం కింద ఆయా జీవజాతులను, వాటి ఆవాసాలను సంరక్షించాలని కోరారు. వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న 400 ఎకరాల భూమిని, దానిని ఆనుకుని ఉన్న 800 ఎకరాల స్థలాన్ని కలిపి జాతీయ ఉద్యానవనంగా ప్రకటించే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. హైదరాబాద్‌లో ఆట స్థలాలు, పార్కులు, పర్యావరణ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయని.. భవిష్యత్తు తరాల కోసం కొంతయినా ఈ ప్రభుత్వ స్థలాలను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కిషన్‌రెడ్డి అన్నారు.

# గంజాయిరాజ్, లిక్కర్‌రాణీ.. అని అన్నామా?

హైదరాబాద్: ప్రజాసంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సామాజిక మాధ్యమాల్లో నిందించడాన్ని బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ధ్వజమెత్తారు. 'ప్రభుత్వాన్ని బయటి వ్యక్తులు ఏదో అంటున్నారని అసెంబ్లీలో మీరు అనడం విడ్డూరంగా ఉంది. మిమ్మల్ని కూడా బయట గంజాయిరాజ్, లిక్కర్‌రాణీ అని అంటున్నారు. మేమేనాడైనా అలా విమర్శించామా?' అని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి భట్టి ప్రశ్నించారు. తాను యాదృచ్ఛికంగా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తిని కాదని, అణగారిన వర్గాల అభివృద్ధికి పాటుపడాలనే ఉద్దేశ్యంతో వచ్చానని భట్టి ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా సంక్షేమం కోసం నిధులు కేటాయించి ఒక్క పైసా ఖర్చు చేయలేదని తెలిపారు. గతంలో రాబడి, వ్యయాలకు పొంతన లేకుండా బడ్జెట్‌ను రూపొందించేవారని, నిధులు కూడా ఖర్చు చేసేవారు కాదని చెప్పారు. తమ ప్రభుత్వం వాస్తవానికి దగ్గరగా ఉన్న బడ్జెట్‌నే ప్రవేశపెట్టిందని తెలిపారు. గత ప్రభుత్వం వివిధ పనులు చేయించుకొని రూ.1,60,000 కోట్ల బిల్లులను బకాయి పెడితే తమ ప్రభుత్వం వాటిని చెల్లిస్తోందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు సంబంధించిన రూ.50,000 కోట్లను (క్యారీఫార్వర్డ్ నిధులను చేర్చి) కూడా వారి అభివృద్ధికి ఖర్చు చేస్తామని ప్రకటించారు. తమ ప్రభుత్వం విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిందన్నారు. రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగ యువతకు ప్రభుత్వం భరోసానిచ్చిందని, ఇప్పటికే యాభైవేలకి పైగా ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మళ్లీ కొత్త జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నియామకాలను చేపడతామని అన్నారు. అలాగే, వైశ్యుల కోసం రూ.25కోట్లు, బ్రాహ్మణులకు రూ.100కోట్ల నిధులను కేటాయించి అగ్రవర్ణాలకు కూడా ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. రూ.5లక్షలుగా ఉన్న ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచి తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలిచిందని భట్టి పేర్కొన్నారు.

3

సామాన్యుడి ఆయుధం

అస్త్రం

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రకాశం - బాపట్ల

శుక్రవారం 28-3-2025





# రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా

ఒంగోలు, అస్త్రం ప్రతినిధి : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం సాయంత్రం కొండపి మండల కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశ మందిరంలో కొండపి నియోజక వర్గ పరిధిలోని సిహెచ్ సి, పిహెచ్సి ల డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్స్, ఆశా వర్కర్లతో సమావేశమై ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారి చేసారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మెరుగైన వైద్య సేవలు అందించి. శిశు, మాతృ మరణాలు తగ్గించే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఓపి ఐపి సేవలు మెరుగుపరచాలని తెలిపారు. చిన్న చిన్న జబ్బులకు అనవసరమైన రిఫరెన్స్ చేయకుండా ఆసుపత్రిలోనే వైద్యం అందించే విధంగా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి, వైద్య సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి లోనే డెలివరీ లు జరిగేలా క్షేత్ర స్థాయిలో ఆశా వర్కర్లు కృషి చేయాలని, దీనికి గాను ఆశా వర్కర్లు కు ప్రోత్సాకాలు అందచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కొండపి లోని సి హెచ్ సి లో పూర్తీ స్థాయిలో వైద్య సదుపాయాలు అందుబాటులోకి తేవడం జరిగిందని, ఈ విషయమై ప్రజలకు ముఖ్యం గా పేద ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, డి సి హెచ్ ఎస్. డా. సూరిబాబు, డిపిఓ వెంకట నాయుడు, కొండపి నియోజజ వర్గ పరిధిలోని సిహెచ్ సి, పిహెచ్ సి ల డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్స్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




# స్థల సేకరణకు ప్రజాభిప్రాయ సేకరణ



చీమకుర్తి అస్త్రం ప్రతినిధి : చీమకుర్తి మండలం రామతీర్థం ఒకేషనల్ శిక్షణ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు సర్వే నెంబర్ 55/3సి లో 14. 17 హెక్టార్లలో క్వారీంగ్ అనుమతి కొరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి, కే.లక్ష్మి ప్రసన్న హాజరయ్యారు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాఘవ రెడ్డి సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సర్వే నెంబర్ లో అనుమతి మంజూరు కొరకు ప్రజాభిప్రాయం సేకరించగా చీమకుర్తి, రాజుపాలెం లక్ష్మీపురం, బూదవాడ గ్రామాల చుట్టుపక్కల పరిధిలోని ప్రజలు పాల్గొని వారి అభిప్రాయాలు తెలియజేశారు. సమావేశం లో ఎటువంటి అభ్యంతరములు రాలేదు. రామతీర్థం పరిధిలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని అదేవిధంగా క్వారీల్లో పనిచేసే కార్మికులు ప్రమాదానికి గురైనప్పుడు ప్రధమ చికిత్స కొరకు అందుబాటులో ఉండే విధంగా ఒక అంబులెన్స్ ప్రభుత్వ డాక్టర్ ఎప్పుడు ఉండేలా చూడాలని, కాలుష్య నివారణ కొరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటాలని అదేవిధంగా రోడ్డు మీద దుమ్ము లేవకుండా రోడ్డు పక్కన ఉన్న క్వారీల వాళ్లు వాటర్ ట్యాంక్ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లించడం ద్వారా రోడ్డు మీద ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఇటువంటి క్వారీలు తమ ప్రాంతంలో విస్తరించడం వల్ల ఉపాధి కలుగుతుందని అందరూ వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న గ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాఘవరెడ్డి , చీమకుర్తి మండల తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య గ , ఏపిఎండిసి , రెవిన్యూ , పోలిస్ శాఖలకు సంబంధించిన సిబ్బంది చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయండి

కందుకూరు అస్త్రం ప్రతినిధి : ప్రవీణ్ ప్రగడాల కుటుంబానికి న్యాయం చేయాలంటూ క్రైస్తవ సోదరులు డిమాండ్ చేశారు. గుడ్లూరు మండల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కవనెంట్ చర్చ్ ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులు జార్జి ప్రారంభించారు.పాస్టర్ జడ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతికి సంబంధించి అనేక అనుమానాలకు దారి తీసే విధంగా ఫోటోగ్రాఫ్ ఆయన మొహం మీద గాయాలు షర్ట్ మీద షూ మార్క్ బాడీ మీద బైకు పడి ఉండడం చూస్తే ఇది సహజ మరణం కాదు ఉద్దేశపూర్వకంగా చేసి ఉంటారని అనేక అనుమానాలకు దారి తీస్తున్నాయి.ఈ మృతి పట్ల అధికారులు హోం మినిస్టర్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు ప్రత్యేక దృష్టి పెట్టి కేసును విచారించాలని క్రైస్తవ కుటుంబానికి పెద్దదిక్కైనా ప్రవీణ్ పగడాల కుటుంబానికి ఆయన ఏర్పాటు చేసుకున్న ఫౌండేషన్ లోని పిల్లలకు న్యాయం జరిగేలా చూడాలని గుడ్లూరు మండల పాస్టర్ అసోసియేషన్ డిమాండ్ చేశారు.అనంతరం పాస్టర్ సుభాష్ పాల్ మాట్లాడుతూ రాజమండ్రిలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల అనేక అనుమానాలువ్యక్తమవుతున్నాయని అయినది సహజ మరణమా లేదా హత్యనా అనే అంశాన్ని క్షుణ్ణంగా విచారణ



జరిపించి ఆయన కుటుంబానికి న్యాయం జరిగేలా చేయాలని క్రైస్తవ సంఘాలు కోరుతున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇశ్రాయేలు,శాస్త్రీ వేద నాయగం , జాన్,జార్జ్,కుమార్, మెతుషెల ,ప్రభుదాస్, ప్రభాకర్, రాంబాబు,కృపరావు, ముత్తయ్య,కళ్యాణ్ గుడ్లూరు మండల పాస్టర్స్ పాల్గొన్నారు.

# తిరుమలనాథ స్వామి ఆలయంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం

## అరటి ఆకు కప్పులు అందజేసిన పత్తి జయమ్మ



చంద్రశేఖరపురం, అస్త్రం మార్చి 27: పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం భాగంలో ఈ రోజు శ్రీ దేవి భూదేవి సమేత తిరుమల నాద స్వామి వారి దివ్య క్షేత్రం దర్శించుకొని (తిరుమల కొండ) అయ్యలూరి వారి పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న స్వామి దేవాలయం లో ప్రసాదం ప్లాస్టిక్ కప్ లు వాడకుండా అరటి కప్పులు (దొన్నాలు) లో స్వామివారి ప్రసాదం భక్తులు స్వీకరించుటకు 4 బస్తాల అరటి కప్పులను ( దొన్నలు) జినుగువారిపల్లి గ్రామమునకు చెందిన పత్తి జయమ్మ, పెద్ద వెలుగొండయ్య స్వామి దంపతులు తిరుమలనాథ స్వామి ఆలయములో స్వామివారికి సేవ కార్యక్రమంలు నిర్వహించుచున్న రామమూర్తికి అందచేశారు ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిచేందుకు సంవత్సరాలు పడుతుండటంతో వాతావరణం కలుష్యమవుతుందని అన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా అరటి ఆకులు గుడ్డ సంచుల తో తయారు చేసినవి మాత్రమే ప్రతి ఒక్కరూ వినియోగించాలని అన్నారు ఈ సందర్భంగా అరటి ఆకు కప్పులు బహుకరించిన పత్తి జయమ్మును పలువురు భక్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో ఇంజినీర్ పాండియన్, అవుల వెంకట నారాయణ, భక్తులు పాల్గొన్నారు



# దశ దిన కర్మ కార్యక్రమాలలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల

చంద్రశేఖరపురం, అస్త్రం మార్చి 27: సియస్ పురం మండలం చెన్నపునాయనిపల్లి గ్రామం నకు చెందిన వైసీపీ పార్టీ అధ్యక్షులు తమ్మిశెట్టి రమణయ్య, దర్శి గుంట పేట గ్రామానికి చెందిన రేగలగడ్డ పెద్ద మాలకొండయ్య దశ దిన కర్మ కార్యక్రమాలలో కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వార్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా టియుసి అధ్యక్షులు మితికెల గురవయ్య,మాజీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,మేకల బాలు యాదవ్,రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షులు డాక్టర్ షేక్ గౌస్,మితికెల వరుణ్ కుమార్,సర్పంచులు యనమల పెద్ద సుబ్బయ్య,దుద్యాల వెంగళరావు,షేక్ ఖాదర్ వలీ, బత్తుల మాలకొండయ్య, టేకుల గడ్డ పెద్ద నరసింహులు,చెవుల శ్రీనివాసులు, పెరుగు రామసుబ్బయ్య, షేక్ గౌస్ బాషా, ఖాదర్,రజాక్ పాకల సుధాకర్,సారే సుధాకర్,ఈర్ల శ్రీను తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# బిఆర్ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలు





కందుకూరు అస్త్రం ప్రతినిధి : స్థానిక కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్ నందు గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు గురువారం ముందస్తు రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసమని, 30 రోజుల ఉపవాస దీక్షల అనంతరం నెలవంక దర్శనంతో రంజాన్ పండుగను జరుపుకుంటారని తెలుపుతూ ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద మౌలానా రియాజ్ పాల్గొని రంజాన్ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసి విద్యార్థులతో ప్రత్యేక "దువా" చేయించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్,ఖర్జూరం, ఖీర్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోక్స్ చట్టంపై అవగాహన

చీమకుర్తి అస్త్రం ప్రతినిధి : చీమకుర్తి మండలంలో మండలంలో పోలీస్ అధికారి ఫోక్స్ చట్టంపై అవగాహన కల్పించారు. చిమకుర్తి లోని ప్రభుత్వ పాఠశాలలో చీమకుర్తి సీఐ సుబ్బారావు సమావేశాన్ని నిర్వహించి విద్యార్థులకు ఫోక్స్ చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. సమాజంలో విద్యార్థినిలు ఎలా మెలగాలో అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికల రక్షణ నిమిత్తం, విద్యార్థుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల పై స్కూల్ టీచర్స్ సిబ్బంది, పాటించవలసిన నియమాలపట్ల అవగాహన కల్పించారు.



4
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శుక్రవారం 28-3-2025

# పల్లెసీమల పరిశుభ్రతే .. ప్రభుత్వ లక్ష్యం

## సీమలు పరిశుభ్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయం: మంత్రి డోలా







కొండపి అస్త్రం ప్రతినిధి : పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం స్థానిక ఎం పి డి వో కార్యాలయ ఆవరణలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లను మంత్రి చేతులు మీదుగా పంపిణి చేశారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం కొండపి నియోజక వర్గ పరిధిలోని 6 మండలాల పరిధిలోని 18గ్రామ పంచాయతీలకు మంజూరు చేసిన ట్రాక్టర్లను గురువారం కొండపి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రారంభించి సంబంధిత గ్రామ పంచాయతీలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అందచేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద 2 వేల జనాభా కలిగిన గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా తొలి విడతలో రాష్ట్రంలో 55.44 కోట్ల రూపాయలతో 903 ట్రాక్టర్లను కొనుగోలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇందులో ప్రకాశం జిల్లాకు 120 ట్రాక్టర్ లను రూ.7,36,80,000/- ల విలువతో కేటాయించగా, కొండపి నియోజక వర్గానికి రూ.1.10 కోట్ల రూపాయలతో 18 ట్రాక్టర్లను కొనుగోలు చేసి నియోజక వర్గ పరిధిలోని ఆరు మండలాలలోని 18 గ్రామ పంచాయతీలకు కేటాయించడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇలాంటి మంచి పనులు ఎందుకు చేయలేదన్నారు.ప్రభుత్వ నిధుల్ని దుర్వినియోగం చేయడం తప్ప గత 5 ఏళ్ళు వైసీపీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పెద్ద పంచాయతీలకు డ్రెయిన్ క్లీనర్స్ ను కూడా మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదరికం లేని సమాజాన్ని తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఉగాది నాడు పి 4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.



## వేసవిలో ఉచిత మజ్జిక పంపిణీ

కందుకూరు అస్త్రం ప్రతినిధి : గుడ్లూరు మండల కేంద్రంలో నేత్రపురి శ్రీరామసేవఖ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ వేసవి కాలంలో ప్రతి మంగళవారం, శనివారం రోజులలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమాన్ని గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగారావు సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడ్లూరు మండల అధికారి వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో కలసి పాల్గొని గ్రామస్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాత తుమ్మలపెంట కొండయ్య (మెడికల్ షాప్ ) వారి కుమార్తె సౌజన్య లక్ష్మి జన్మదినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు మజ్జిగతో పాటు బిస్కెట్ ప్యాకెట్లను కూడా పంపిణీ చేశారు.నేత్రపురి శ్రీరామసేవఖ్ కార్యనిర్వహకులు ఇన్నమూరి.ప్రమీల సుధాకర్ ఎయిర్టెల్.చిన్న మాట్లాడుతూ గుడ్లూరు మండలంలోని ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజు మండల కేంద్రానికి వస్తుంటారని అలాంటివారు వేసవి తాపానికి గురికాకుండా ఉండేందుకు వారి దాహార్తిని తీర్చేందుకు ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు.దాతల సహకారంతో ఇలాంటి మంచి కార్యక్రమాలను ఇంకా ముందు ముందు కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు దాతలు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు గ్రామస్తులు నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులు సభ్యులు అలాగే పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇఫ్తార్ విందులో అబ్దుల్ అజీజ్..





**పవిత్ర తెలుగు దివ్య ఖురాన్ ను చంద్రబాబు కు అందచేసిన అబ్దుల్ అజీజ్.**

చంద్రబాబు తో కలిసి సహపంక్తి భోజనం చేసిన అబ్దుల్ అజీజ్ విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ చంద్రబాబు కు పవిత్ర తెలుగు దివ్య ఖురాన్ ను అందించారు. ఆయనతో కలిసి ఉపవాస విరమణ దీక్షలో పాల్గొన్న అనంతరం అందరితో కలిసి నమాజ్ చదివి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తదనంతరం ముస్లిం సోదరులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.



## కోలుకుల"కిచెన్ గార్డెన్ " ఏర్పాటు లో హెచ్ యం లక్ష్మీ నారాయణ కృషి అభినందనీయం : యం ఇ ఓ ఆంజనేయులు





యర్రగొండపాలెం అస్త్రం ప్రతినిధి : మండలంలోని యంపిపియస్ కొలుకుల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన యంఇఓ కిచెన్ గార్డెన్ పరిశీలించి అభినందించారు.ఉపాధ్యాయులను ,వంటవారినీ మంచి కూరగాయలు , ఆకుకూరలు పెంచి పిల్లల ఆరోగ్యానికి దోహద పడుటం మంచి పరిణామమన్నారు.ప్రత్యేక శ్రద్ధ వహించి కిచెన్ గార్డెన్ ఏర్పాటు , పర్యవేక్షణ లో హెచ్ యం శ్రీ లక్ష్మీ నారాయణ చక్కని కృషి చేశారనీ , అందరికీ ఆదర్శంగా నిలిచారనీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతీ పాఠశాలలో తప్పనిసరిగా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలనీ , అందుకోసం మండలంలోని 52 పాఠశాలలకు 5000/- అయిదువేల రూపాయల చొప్పున నిధులు కూడా మంజూరు చేయటం జరిగిందన్నారు. అందులో భాగంగా ?5000/- రూపాయలను ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్ష్మి నారాయణ కు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఆయమ్మ,వంటవారిద్వారా ఏర్పాట్లు చేసుకుని నిరంతర పర్యవేక్షణ వుండాలన్నారు.ప్రతీ పాఠశాలలో కూడా ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఆర్గానిక్ కూరగాయలు ,ఆకుకూరలు పెంచి మద్యాహ్న భోజనం తయారుచేయించాలని హెచ్ఎంఎస్ నీ కోరారు.ఆకస్మిక సందర్శనలో భాగంగా యంఇఓ ఆంజనేయులుయంపిపియస్ కొలుకులతో పాటు యంపిపియస్ చెన్నరాయనిపల్లి , చిన్నకొలుకుల పాఠశాలలను సందర్శించి పాఠశాలలలో ఉపాధ్యాయులతో కలసి మొక్కలు నాటించారు. పచ్చదనం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో యంఇఓ ఆంజనేయులు తో పాటు క్లస్టర్ ఛైర్మన్ బాలూ నాయక్ , సిఆర్ యం టీ హనుమానాయక్ , ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ , సాయి నితీష్, రాంబాబు ఉపాధ్యాయులు మహాలక్ష్మి పాల్గొన్నారు.

## మహిళా రక్షణ కూటమి ప్రభుత్వ ధ్యేయం

కందుకూరు అస్త్రం ప్రతినిధి : మహిళా రక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుందని పోలీసులు సూచించారు. ఈ మధ్యకాలంలో మహిళల రక్షణ కోసం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ను కందుకూరు పట్టణంలో మహిళలచే వారి సెల్ ఫోన్ లో డౌన్లోడ్ మహిళా పోలీసుల చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు ఈ యాప్ ను సద్వినియోగపరుచుకోవాలని, ఎవరైనా అనుచితంగా వ్యవహరించిన అసభ్యకరంగా మాట్లాడిన పోలీసులను సంప్రదించాలని వారు సూచించారు.





## రంజాన్ తోఫా కార్యక్రమం

యర్రగొండపాలెం అస్త్రం ప్రతినిధి : ఎర్రగొండపాలెం పట్టణంలోని ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా" షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో 250 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ మన్నే రవీంద్ర చేతులమీదుగా ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందించారు. మతసామరస్యాన్ని చాటుతూ హిందూ మహిళలకు కూడా రంజాన్ తోఫా అందించారు. ఈ కార్యక్రమంలో తన వంతు సమాజసేవగా భావించి క్లాస్ వన్ కాంట్రాక్టర్ గ్రంధి శీల సూర్యం ముస్లిం మహిళలకు చీరలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మన్నే రవీంద్ర మాట్లాడుతూముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన మత పెద్దలకు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ. అందరూ సేవాభావం కలిగి ఉండాలని మహమ్మద్ ప్రవక్త ఆశయాలను ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు ఇస్మాయిల్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు నేను ఎల్లప్పుడు నా తరఫున సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా హిదాయతుల్లా ,మొగల్ కరిముల్లా బేగ్, షేక్ జిలాని, సయ్యద్ జబివుల్లా, షేక్ ఇలియాజ్, సయ్యద్ మహబూబాబాద్, సయ్యద్ అమానుల్లా, షేక్ అర్షవలి, షేక్ మౌలానా జుబేర్, మౌలానా హనీఫ్, మౌలానా మహమ్మద్ హుస్సేన్, మాబువలి, ముస్లిం యూత్ సొసైటీ ప్రోగ్రాం కమిటీ ఇన్చార్జి మంద బాబు, సభ్యులు. షేక్ చోటు, సయ్యద్ ముక్తియార్, షేక్ సత్తార్, షేక్ నాజ్ భాష, షేక్ బాషా, షేక్ ఖాసిం వలి, షేక్ అబ్దుల్లా, షేక్ షరీఫ్,పాల్గొన్నారు.

5
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 28-3-2025



# రైవాడ సాయిబాబా ఆలయానికి వంట పాత్రలు వితరణ

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :మండలంలోని రైవాడ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయానికి దేవరాపల్లి గ్రామానికి చెందిన వాలేటి మల్లయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు నాగరాజు విజయ దంపతులు, కొత్తూరు సాదు జ్ఞాపకార్థం అతని కుమారుడు రాజు దంపతులు, నమ్మి దేముళ్ళు మూడు వంటపాత్రలను రైవాడ సర్పంచ్ చల్లా లక్ష్మీ నాయుడు చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. ప్రతి గురువారం సాయిబాబా ఆలయంలో ఆలయ అర్చకులు అఖిల్ గారి ఆధ్వర్యంలో పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. అనంతరం భక్తులు మాట్లాడుతూ ఇకనుంచి ప్రతి గురువారం స్వామివారి ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులంతా స్వామి వారి ప్రసాదం స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరాపల్లి ఎంపీపీగా చింతల బుల్లిలక్ష్మి



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండల ఎంపీపీ ఎన్నిక స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ప్రిసిడింగ్ అధికారిని ఎస్.మంజుల వాణి ఆధ్వర్యంలో గురువారం ప్రశాంతంగా జరిగింది. మండలంలో గల 17 మంది ఎంపీటీసీలు గాను 12 మంది ఎన్నికల్లో పాల్గొన్నారు ఎన్నికల అధికారి సమక్షంలో 12 మంది సభ్యులు చేతులెత్తి ఎంపీపీగా వైసీపీకి చెందిన ఏ కొత్తపల్లి ఎంపీటీసీ చింతల బుల్లి లక్ష్మిని ఎంపీపీగా ఎన్నుకున్నారు. గతంలో ఎంపీపీ పదవకి కిలపర్తి రాజేశ్వరి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైనది. మిగిలిన సభ్యులు ఐదుగురు సభ్యులు ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఎన్నిక కాబడిన నూతన ఎంపీపీ బుల్లి లక్ష్మిని జడ్పిటిసి కర్రి సత్యం, మండల వైయస్సార్సీపి అధ్యక్షులు బూరె బాబురావు, డాక్టర్ సింహాచలం నాయుడు, వరదపురెడ్డి లలితానాయుడు, ఏ. కొత్తపల్లి, అలమండ, గర్సింగి సర్పంచులు వెంకటరమణ, దాడి జగన్, గుడుపు రాము పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందించారు. ఎస్సై టి.మల్లేశ్వరరావు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# మండల పరిషత్తు ఉపాధ్యక్షురాలుగా శరగడం లక్ష్మి



చోడవరం అస్త్రం ప్రతినిధి: చోడవరం మండల ప్రజా పరిషత్తు లో గురువారం జరిపిన ఉపాధ్యక్ష ఎన్నికల్లో అంభేరుపురం ఎం.పి.టి.సి. శరగడం లక్ష్మి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైసీపీకి చెందిన 16 మంది ఎం.పి.టి.సి. లు శరగడం లక్ష్మిను ప్రతిపాదించగా, వ్యతిరేఖత లేకపోవడంతో అంభేరుపురం ఎంపీటీసీ ను వైస్ ఎంపీపీ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ఎంపీపీగా ఎన్నికైన శరగడం లక్ష్మి ను వైయస్సార్ ఎం.పి.టి.సిలు అభిమానులు నాయకులు అభినందిచారు.

# జీ బొడ్డ పుట్ హాస్టల్ వార్డన్ పర్యవేక్షణ లోపం

## కుక్కు ఫుల్ గా త్రాగి హాల్ చల్

## బాలికల హాస్టల్ లో మగ కుక్కు.

## 240 మంది విద్యార్థులకు 20కేజీ ల బియ్యం సరిపెడతారా!

## ఇంత జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

## కలెక్టర్, పీ ఓ, స్పందించాలి





డుంబ్రిగుడ అస్త్రం ప్రతినిధి: ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల జి బొడ్డ పుట్ హాస్టల్లో వార్డెన్ పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టల్లో వంట చేసే కుక్కు పూర్తిగా తప్పత్రాగి రాత్రి సమయంలో 8,9 తరగతి విద్యార్థినులపై అసభ్యకరంగా అరుస్తూ కేకలు వేస్తూ భయభ్రాంతులకు గురించేసే సన్నివేశం అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గత్తుమ్ పంచాయితీ జీ బొడ్డపుట్ ప్రభుత్వ ఆశ్రమ సంక్షేమ ఉన్నత బాలికల పాఠశాల లో సాయంత్రం హాస్టల్ వార్డెన్ పర్యవేక్షణ లోపం వల్ల ఈ సన్నివేశాలు జరిగినట్లుగా తెలుస్తుంది ఆ సమయంలో ఆ పరిధిగా వెళుతున్న విలేకరులు పూర్తిగా తాగి ఉన్న వంట కు క్కుని పిలిచి విద్యార్థులపై అసభ్యకర పదజాలంతో కేకలు వేస్తున్న ఎందుకు అంటూ ప్రశ్నించగా నేను ఈరోజు ఒక్కడినే 20 కేజీలు బియ్యం వండి విద్యార్థినులకు ఇచ్చాను అందుకు త్రాగడమైనది అంటూ సమాధానం ఇచ్చారు అదే సమయంలో విద్యార్థులను పిలిచి ఇక్కడ మొత్తం ఎంతమంది విద్యార్థులుఉంటున్నారనగా.240మంది అన్నారు. 20 కేజీల బియ్యంతో 240 మంది ఎలా తింటారు అనగా మేము ఇప్పుడు అంతమంది లేము 90 మంది ఉన్నాము. మిగిలిన 130 మంది ఎక్కడికి వెళ్లారు. మీ వార్డెన్ కి ఫోన్ చేయండి అనగా వారందరు సార్ ఇంటికి వెళ్లారని సమాధానం ఇచ్చారు ఆ శ్రమ పాఠశాలలో వార్డన్ అయితే స్థానికంగా ఉండి పిల్లలు పర్యవేక్షణ బాగోగులు చూసుకోవలసిన వారు హాస్టల్ కి ఆమడ దూరంలో పాడేరు అరకు వంటి ప్రాంతాలలో విలాసవంతమైన భవనాలలో నివాసం ఉంటున్నారు.ఒకవేళ రాత్రి సమయంలో ఏవైనా జరగరాని సంఘటన జరిగితే దానికి బాద్యులు ఎవరు ఇప్పటికే ఈ స్కూల్లో రెండు సంఘటనలు జరిగి వార్డెన్స్ సస్పెన్స్ జరిగింది.అలాంటి పరిస్థితుల్లో కూడా వార్డెన్స్ పర్యవేక్షణ లోపం క్షుణ్ణంగా కనిపిస్తుంది.మరల పాత సంఘటన పునరుత్పనం అయ్యే లా కనిపిస్తుంది. అంటే ప్రభుత్వాలు విద్యార్థుల కు అందించే పౌష్టిక ఆహారాలను శరీర దృఢత్వం మానసిక స్థితి రక్త హీనత వంటివి లేకుండా ఉండాలని కోట్లు ఖర్చు చేస్తుంటే ఎటువంటి బాధ్యత లేకుండా అమాయక గిరిజన పిల్లల నోటి ముద్దను వ్యాపారం గా కొందరు స్వార్ధ పరులు మార్చుకొంటున్నారు. తక్కువ మంది విద్యార్థులు ఉన్న ఫుల్ హాజరు వేసి బియ్యం పప్పు, నూనె, గుడ్లు, మాంసం, కూరగాయలు మిగిల్చి దానిలో కొరత పెట్టి వాటి నుంచి వచ్చే లాభాలను ఆశిస్తున్నారు . మన గిరిజనులే అనే భావనలు ఆలోచించటం లేదు ఇలాంటి పర్యవేక్షణ లోపం ఉన్న వార్డెన్ పై అల్లూరి జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారులు వారు తక్షణమే చర్య లు తీసుకోవాలని పిల్లల తల్లితండ్రులు కోరుతున్నారు

# వైస్సార్సీపీ మండల అధ్యక్షునిగా కంకిపాటి గిరిప్రసాద్



జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి: గూడెం కొత్త వీధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా పెదవలస పంచాయతీ రంపూల గ్రామానికి చెందిన కంకిపాటి గిరిప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా అధ్యక్షులు,పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మరియు రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి రుణపడి ఉంటానని, నాపై ఉంచిన నమ్మకాన్ని ప్రజలు వైసీపీ కార్యకర్తలు అభిమానులు పొందేలా నడుచుకొని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి మరిన్ని మంచి కార్యక్రమాలు చేసేందుకు పార్టీని ముందుకు నడిపించేందుకు నా శాయ శక్తుల కృషి చేస్తానని అందరినీ కలుపుకొని వెళ్తూ అందరి అభిమానులను గెలిచే విధంగా నడుచుకుంటానని ఆయన తెలిపారు. అలాగే ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ కూరసాల కన్నబాబు కి నా కృతజ్ఞతలు నాపై నమ్మకం ఉంచి ఈ భాద్యతలు అప్పగినందుకు అన్నీ విధాలుగా పార్టీ బలోపేతం కొరకు మరియు నాయకులు కు,కార్యకర్తలు కు అన్నీ వేళల అందుబాటులో ఉంటానని తెలియచేసారు. జి.కే వీధి వైసిపి మండల అధ్యక్షులుగా నియమితులైన కంకిపాటి గిరిప్రసాద్ కి పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారన్నారు.

# నైపుణ్య అభివృద్ధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు



అనంతగిరి, అస్త్రం, ప్రతినిధి : రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి శిక్షణ సంస్థ ఆంధ్రప్రదేశ్ వారి ద్వారా నెలవారి జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 28న అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నందు గల జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద వివిధ ప్రముఖ పారిశ్రామిక కంపెనీలు, సంస్థలచే నర్సింగ్ స్టాఫ్, కేర్ టేకర్స్, ప్యాకర్స్ లోడర్స్, హెల్పర్స్ టెక్నీషియన్స్ వంటి ఉద్యోగాలకై నిరుద్యోగ యువతీ యువకులకు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కావున ఆసక్తి కలిగిన 18 సంవత్సరాలు వయసు నిండిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ క్రింది తెలిపిన రిజిస్ట్రేషన్ లింకు లేదా ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి వారి వివరాలను నమోదు చేయించుకుని రెండు సెట్ల జీరాక్స్ కాపీలతో రేపు ఉదయం 10 గంటల లోపు పాడేరు జి.ఎం.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో హాజరు కావాలని పత్రిక ముఖంగా తెలియజేయడమైనది. ఎంపికైన వారికి నెలకు రూ.14000/- నుండి రూ.30000/- వరకు వేతనాలు పొందే అవకాశం ఉంది కావున అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బొర్రా పాఠశాలలో కార్పెంటర్ దినోత్సవం

అనంతగిరి, అస్త్రం ప్రతినిధి : అనంతగిరి మండలం, బొర్రా పంచాయతీ గేటువలస గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బొర్రా లో కార్పెంటర్ యూనియన్ నాయకులు సత్యనారాయణ, సంతోష్ కుమార్, రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి కార్పెంటర్ దినోత్సవ రోజును జరుపుకున్నారు. సత్యనారాయణ పాఠశాలలో మరమ్మతుకు గురైన ఫర్నిచర్లను ఉచితంగా మరమ్మతు చేసి వినియోగంలోకి తెచ్చారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కార్పెంటర్లను గుర్తించి వారి యొక్క నైపుణ్యత పనుల నిర్వహణను గూర్చి తెలుపుతూ కార్పెంటర్ దినోత్సవాన్ని కేటాయించడం ఎంతో సంతోషకరమని తెలిపారు.



6
సామాన్యుడి ఆయుధం
# అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 28-3-2025

# జీలుగు చెట్టు పడి తాటాకిల్లు ధ్వంసం

## నిలువ నీడను కోల్పోయిన నిరుపేద మహిళ

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : గాలివానకు జీలుగు చెట్టు కూలి తాటాకు ఇంటి పై పడటంతో నిరుపేద గిరిజన మహిళ నిలువ నీడను కోల్పోయి దీనస్థితిలో సహాయాన్ని అభ్యర్థిస్తోంది. మండలంలోని కినపర్తి పంచాయతీ వలసంపేట గ్రామంలో బుధవారం సాయంత్రం ఈదురుగాలితో కురిసిన భారీ వర్షానికి చదల శాంతమ్మ ఇంటి పక్కనే ఉన్న జీలుగు చెట్టు కూలి ఆమె నివాస గృహం పై పడింది. భర్తను కోల్పోయి పేదరికంలో జీవిస్తున్న శాంతమ్మ ఇటీవలే గర్భిణీ ఆయన కూతురిని పురిటికి తీసుకువచ్చింది. గాలివాన బీభత్సానికి జీలుగు చెట్టు ఇంటిపై పడి ఇల్లు పూర్తిగా ధ్వంసం అవ్వటంతో నిలువ నీడను కోల్పోయిన శాంతమ్మ నెలలు నిండిన తమ కుమార్తెను ఎక్కడ ఉంచాలో ఏం చేయాలో దిక్కుతోచక లబోదిబోమంటూ రోదిస్తోంది. నెలలు నిండిన నిండు గర్భిణీ కూతురితో నిలువ నీడ లేకుండా ఉన్న శాంతమ్మను ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ కోరారు.



# రాయపురాజుపేట ఉప సర్పంచ్ గా రామ్మూర్తి

చోడవరం అస్త్రం ప్రతినిధి: చోడవరం మండలం రాయపురాజుపేట పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. ఉదయం 11 గంటలకి ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో మొత్తం సభ్యులను హాజరపరిచారు. ఏడుగురు సభ్యులతో పాటు సర్పంచ్ కూడా హాజరై పసుపులేటి రామ్ మూర్తి ని ఉప సర్పంచ్ గా ప్రతిపాదించడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం ఆయనకు ధ్రువపత్రం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా చోడవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ. నాగ గంగాధర్, రాయపూరాజు పేట సర్పంచ్ రామునాయుడు , సేమునాపల్లి పార్టీ పెద్దలు దాడి రమేష్ వెంకటప్పారావు జయప్రకాష్ గ్రామ ప్రజలు ఉపసర్పంచ్ ని ఘనంగా సత్కరించారు.

# దొమ్మేరు పంట పొలాల్లో వ్యక్తి హత్య????



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : ప్రశాంతంగా ఉండే కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గ్రామ శివారు తోటలలో ఓ వ్యక్తి హత్యకు గురికావడం అందరిని భయభ్రాంతులకు గురిచేసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు కొవ్వూరు పట్టణానికి చెందిన పెండ్యాల ప్రభాకర్ (45)గా పోలీసులు గుర్తించారు. పెండ్యాల ప్రభాకర్ ను బుధవారంరాత్రి ఎవరో ఫోన్ చేసి తీసుకువెళ్ళినట్లు సమాచరం. హత్య చేసి గ్రామ శివారులోని తోటలో పడవేశారు మృతుడు వేస్టేజ్ ఉత్పత్తులు విక్రయిస్తూ ఉంటాడు. హత్యకు ఆర్థిక లావాదేవీలే కారణమని భావించడంతో పాటు అన్ని కోణాలలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడి చెయ్యి నరికి వేయటం పాటు, ఒంటిపై తీవ్ర గాయాలు ఉండటం పలు అనుమానాలకు దారితీస్తుంది. డాగ్స్ స్వాడ్, క్లూజ్ టీమ్ లతో కొవ్వూరు పట్టణ పోలీసులు తనిఖీలు చేపట్టారు. అలాగే మృతుని సెల్ ఫోన్ కాల్స్, ఇతర అంశాలను పరిగణలోనికి తిసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. ప్రభాకర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం. కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వెంకటేశ్వర స్వామి గరుడ వాహన సేవ

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : కొవ్వూరు పట్టణంలోని బసవరెడ్డి పేట నందు వేంచేసియున్న శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన వేద పండితుల మంత్రో చరణాల మధ్య దివ్య సౌభాగ్యమానంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ వేడుకలను శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రజలు విశేషంగా పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఆలయ ధర్మకర్త దేవ గుప్తాపు లక్ష్మణరావు పద్మావతి దంపతులు పీటలపై కూర్చొని స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు అనంతరం ఆలయం నందు తీర్థప్రసాదాలు వితరణ నిర్వహించారు. అనంతరం సాయంత్రం కొవ్వూరు పుర వీధుల్లో స్వామివారికి గరుడ వాహన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిసర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికుల పూర్తి బకాయిలన్నీ చెల్లించాలి: సిపిఎం



చోడవరం అస్త్రం ప్రతినిధి: గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి ఇప్పటివరకు చెరుకు తోలిన రైతులందరికీ పేమెంట్లు చేయాలని, గత ఐదు నెలలుగా కార్మికులకు ఇవ్వాల్సిన బకాయి జీతాలు కూడా చెల్లించాలని సిపిఎం పార్టీ ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చోడవరం లో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు , నాగిరెడ్డి సత్యనారాయణలు మాట్లాడుతూ ఇటీవల రైతులు, కార్మికుల బకాయిలకై, ఫ్యాక్టరీ ఆధునికరణ చేయాలని, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఫ్యాక్టరీలో పర్యటించటం, అనంతరం రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ వద్ద మహాధర్నా నిర్వహించిన నేపథ్యంలో ఫ్యాక్టరీ ఎం.డి. ఈ నెలాఖరులోపు బకాయిలన్నీ చెల్లించడానికి కృషి చేస్తానని హామీనివ్వడం జరిగిందన్నారు. ఈ హామీలో భాగంగా జనవరి 21నుంచి ఫిబ్రవరి 4 వరకు 20 వేల టన్నుల చెరుకు తోలిన రైతులకు పేమెంట్లు ఈనెల 27 నుంచి యువనన్నట్లు ప్రకటించడం హర్షనీయం. కానీ చెరుకు తోలిన 15 రోజులలోపే అందరికీ పేమెంట్లు చేయాల్సిన నేపథ్యంలో నెలల తరబడి పేమెంట్లు చేయకపోవడం, గత ఏడాది టన్నుకు 150 రూపాయలు చొప్పున ఉన్న బకాయిల్ని కూడా ఇవ్వకపోవడంతో రైతుల్లో అనాసక్తి నెలకొన్నదన్నారు. ఫ్యాక్టరీ తరచు వివిధ సాంకేతిక లోపాలతో ఆగిపోవడం రోజుల తరబడి ఫ్యాక్టరీ వద్ద చెరుకు ఎండలో నిలిచిపోవడం వంటి ఘట్టం జరిగాయి. వచ్చే సీజన్లో చెరుకు పంటకు సంబంధించి ఫ్యాక్టరీ నుంచి గాని, ప్రభుత్వం నుంచి గాని ఎటువంటి హామీ రాకపోవడంతో నేటికి దవ్వ కూడా వేయకుండా రైతులందరూ నిరుత్సాహంగా ఉన్నారన్నారు. కనీసం యాజమాన్యం, ప్రభుత్వం వచ్చే సీజన్ కోసం ముందస్తు ప్రణాళిక లేకుండా వ్యవహరించటం, వచ్చే ఏడాది ఫ్యాక్టరీ నడుస్తుందో లేదో అని అనుమానాలతో రైతాంగం అంతా నేడు అయోమయ పరిస్థితిలో ఉన్నారన్నారు. ప్రభుత్వం, యాజమాన్యం ఎటువంటి స్పష్టతను నేటికీ ఇవ్వక పోవడం దుర్మార్గం అన్నారు.ఇది ఈ ప్రాంతంలోని రైతాంగం, కార్మికులు, ప్రజలందరిపై కూడా తీవ్రమైన ప్రభావం చూపుతుందని అర్థం చేసుకోవాలని సిపిఎం కోరుతోందన్నారు. ఇప్పటికైనా నేటి వరకు ఉండే బకాయిలన్నిటిని కూడా రైతులకు, కార్మికులకు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె. తేలయ్యబాబు, రైతులు పాల్గున్నారు.

# కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం కొవ్వూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్ 24 అంశాలతో కూడిన అజెండాను ప్రవేశపెట్టారు అజెండాలో ప్రవేశపెట్టిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన కౌన్సిలర్స్ అభిప్రాయాలు తెలియజేయడంతో చైర్పర్సన్ భావన రత్నకుమారి ఆమోదం తెలిపారు. అనంతరం జీరో అవర్లో కొవ్వూరు పట్టణంలో వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ వీధిలైట్లు మంచినీటి సమస్యలపై కౌన్సిలర్లు మాట్లాడారు. రానున్న వేసవికాలం దృష్ట్యా కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులకు మంచినీటి సదుపాయం అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్, కౌన్సిలర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# మైనర్ కు వాహనం ఇచ్చిన తండ్రి పై కేసు నమోదు

చోడవరం అస్త్రం ప్రతినిధి : మండలంలోని గోవాడ గ్రామంలో ఈ నెల 22న జరిగిన ఓ ప్రమాదంలో మైనర్ బాలుడు ఓ టీచర్ ను, ముగ్గురు విద్యార్థులను ఢీకొట్టిన సంఘటన తెలిసిందే. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, ఇచ్చినట్లయితే పెద్దలపై పోలీస్ కేసులు పెడతామని, ఎన్నిసార్లు వారించినను ప్రజలు పెడచెవిన పెడుతున్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే ఇరు కుటుంబాల్లో విషాదమే మిగులుతుందనేది, పోలీసులు చెప్పిన మాటలకు గోవాడ ప్రమాదం ఉదాహరణ. దీనిపై బాలుడు తండ్రి పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## సీ.డి.పి.ఓ సంతోష్ కుమారి.



అనంతగిరి, అస్త్రం ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల పరిధిలో అంగనవాడీ ఆయాలు,మినీ అంగనవాడీ కార్యకర్త పోస్టులకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు అనంతగిరి మండల సిడిపిఓ సంతోష్ కుమారి తెలిపారు.అంగనవాడీ ఆయాల ఖాళీలు:వాలసి పంచాయితీ–వాలసి,ఎన్.ఆర్.పురం–పెదకోనాల ,అనంతగిరి –బొరజోల ,లుంగపర్తి –పులుసుమామిడి ,టాకూరు –బొరిబొరివలస.మినీ అంగనవాడీ కార్యకర్త ఖాళీ:–1 చిలకలగెడ్డ–వెంకయ్యపాలెం మినీ కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.కావున ఆయా గ్రామాల వాసులు ఏప్రిల్ 10 లోపున దరఖాస్తులుఇవ్వాలన్నారు.ఆయా గ్రామాలలో నివసిస్తున్న,పది పాసైన 35 సంవత్సరాల వయస్సు లోపైన వివాహితలు అర్హులు అని తెలిపారు.